**LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING**
**(AUTONOMOUS)**
Accredited by NAAC with 'A' Grade (GPA: 3.20 out of 4), MHRD India Rankings NIRF-2022 (Rank-Band: 251-300)
Accredited by NBA under Tier-I (ECE, EEE, ME, CSE & IT), Approved by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada
L.B.Reddy Nagar, Mylavaram-521230, N.T.R Dist, Andhra Pradesh, India.

***DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME***

**Name of the program:** Distribution of Ganesh Idols.

**Date:** 30-08-2022.

**Venue:** Mylavaram (Mandal), Krishna Dist.

**Number of Students :Involved-** 32.

## Activity Report

On the occasion of Ganesh Chaturthi, LBRCE NSS Unit & Prakruthi Club LBRCE distributed Ganesh Idols on 01-09-2019 at Mylavaram. Dr K. Appa Rao, Principal, LBRCE highlighted the importance of ganesh idols and impact of Pollution. Dr. B Siva Hari Prasad, NSS Programme Officer expressed about the importance of clay ganesh. In this event Prakruthi club of LBRCE donated ganesh clay Idols to general public and created awareness among usage of clay idols. A Total of 32 students from all the branches took part in this program. NSS Programme Officer, Dr. B Siva Hari Prasad coordinated this event along with all department NSS in charges.

**Snapshots of the Program**




**Clay Ganesh Idols Distribution before Ganesh Chaturdi**




**Dr K.Appa Rao , Principal Distributing Clay Ganesh to students of LBRCE**




**Our NSS Student Volunteers Distributing Clay Idols to Our Faculty Members**

**Press clippings:**


తిరువూరు, మైలవరం

నవరాత్రులకు సన్నాహాలు

మైలవరంలో పంపిణీ చేస్తున్న వినాయకుని మట్టి ప్రతిమలు

నూజివీడులో విక్రయానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు

ఎకో ఫ్రెండ్లీ గణపతులను ప్రోత్సహించా

ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ

మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీలో

# ప్రతి పండుగ వెనుక మహోన్నత లక్ష్యం దాగి ఉంది

## - డాక్టర్.కె.అప్పారావు



**మైలవరం, శ్రీ తేజ న్యూస్ :** ప్రతి పండుగ వెనుక ఒక మహోన్నతమైన లక్ష్యం దాగి ఉందని లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె.అప్పారావు అన్నారు. మంగళవారం స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో ఏ.ఐ సి.టి.ఈ, ప్రకృతి క్లబ్, ఎన్ .ఎస్ .ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా కళాశాలలో మట్టి గణపతి విగ్రహ ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మట్టి గణపతి ప్రతిమలకు పూజలు నిర్వహించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతితో మమేకమైతు నేల- నీరు, చెట్టు- పుట్ట తదితర శక్తులంతటని ఆరాధించడం మన సంస్కృతిలో ఒక భాగంగా కొనసాగుతుందని, ఇదే భారతీయ సంస్కృతికి గొప్ప నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి క్లబ్ కో ఆర్డినేటర్లు డాక్టర్ షహీదా నిలోఫర్ ,డాక్టర్.వి.భాగ్యలక్ష్మి కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్.బి.శివహరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

sreevijayatelugudaily.com శ్రీవిజయ

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**మదర్ థెరీస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..**



**మైలవరం, ఆగస్టు 30 (శ్రీవిజయ న్యూస్) :** మదర్ తెరీస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయక ప్రతిమలను, మొక్కలను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మరియు ద్వారక తిరుమల చైర్మన్ ఎస్. వి. ఎన్ నివృతరావు తో కలసి భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధించారని గుర్తు చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలా ఎకో ఫ్రెండ్లీ వినాయకులను ప్రోత్సహిస్తే మనం కచ్చితంగా నీటి కాలుష్యాన్ని చాలావరకు నియంత్రించవచ్చన్నారు. ప్రకృతికి నష్టం కలిగించే పదార్థాలతో కాకుండా మట్టితో తయారు చేసే విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది ఇలా మట్టి గణనాథుని విగ్రహాలను భారీగా రూపొందించి ప్రజలకు పంపిణీ చేస్తున్న మదర్ తెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మైలవరం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం..**

**ప్రకృతిహితమే పండగల పరమార్థం : ప్రకృతి క్లబ్**

**మైలవరం :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో AICTE వారి సహాయ సహకారంతో ప్రకృతి క్లబ్ మరియు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో వినాయకచవితి సందర్భంగా కళాశాలలో, మైలవరం గ్రామంలో మట్టి గణపతులను పంచి పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాల్సిన తరుణమిదని . సునిశితంగా గమనిస్తే ప్రతి పండగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందని. ప్రకృతిలో మమేకమవుతూ నేల-నీరు, చెట్టు - పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోందని, ఇదే మన భారతీయ సంస్కృతి గొప్పదనం అని తెలియజేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనపెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి క్లబ్ కో ఆర్డినేటర్లు డా.షహీదా నిలోఫర్, డా.వి.భాగ్య లక్ష్మి , ఎన్ .ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివహరి ప్రసాద్లు, కృతి క్లబ్ వాలంటీర్లు పాల్గొన్నారు.



**పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ..**



**నందిగామ, ఆగస్టు 30 (శ్రీవిజయ న్యూస్ ప్రతినిధి) :** స్థానిక గాంధీ సెంటర్‌లో మంగళవారం పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె రమణారెడ్డి చేతులమీదుగా 2,300 మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు ప్లాస్టర్ పారిస్ విగ్రహాలు బదులుగా మట్టి వినాయకులనే వాడాలని అన్నారు. నీరు,గాలి వాతావరణం కాలుష్యం అవ్వకుండా కాపాడగలమని దీనిని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి భావితరాలను రక్షించాలని ఎన్నో సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న పర్యావరణ పరిరక్షణ సమితి నుంచి హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని ఆయన అన్నారు.రిటైర్డ్ ప్రిన్సిపల్ తుర్లపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడలని తెలియజేస్తు ఈ కార్యక్రమాలను చేస్తున్న పర్యావరణ సమితి శ్రీధర్ రామిరెడ్డిని అభినందించారు. అనంతరం శ్రీధర్ రామిరెడ్డి మాట్లాడుతూ వినాయకచవితి పండుగ మట్టిగణపతితోనే ప్రారంభమైనదని దానిని గ్రహించి మట్టి బొమ్మల విశిష్టతను తెలుసుకొని మట్టి వినాయక ప్రతిమలతో పండగ జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ గోపు సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ అంబటిపూడి పూర్ణేష్, శ్రీనాథ్ తదితరులను పాల్గొన్నారు.

**Dr. B Siva Hari Prasad**
**NSS Programme Officer**

**Dr. K. Appa Rao**
**Principal**